DD9 వార్త

తెలుగు దినపత్రిక

శనివారం, సెప్టెంబర్ 20, 2025


# శేరిలింగంపల్లిలో మహిళా ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

- ఆర్థిక స్వావలంబనతోనే మహిళలకు గౌరవం, స్వేచ్ఛ
- మంత్రి సీతక్క
- సీఎస్ ఆర్ నిధులను మహిళా శిక్షణకు వినియోగిస్తాం పీఏసీ చైర్మన్ అండ్ ఎమ్మెల్యే గాంధీ

3 లో








# కర్మగాలి వర్మ ఫ్లాట్లు కొన్నారో..!

## మీ బ్రతుకు బస్టాండే..



- వర్టెక్స్ ను నమ్మితే నిండా మునిగినట్లే
- పేదోళ్ల కడుపు కొట్టి లాక్కున్న భూముల్లో ఫ్లాట్లు
- అవి కొన్న వారికి ఖచ్చితంగా తప్పవు అగచాట్లు
- కబ్జా భూముల్లో వెంచర్లు.. ఎప్పటికైనా ముప్పే
- చెరువులు ఆక్రమించి నిర్మాణాలు
- అమాయకుల్ని మోసం చేసే పన్నాగాలు
- వర్టెక్స్ వర్మ.. ఏంది నీకీ కర్మ
- పైసల్ కోసం పరువు తీసుకుంటున్నావా

2 లో

పైసలు వస్తే చాలు పరువు దేముంది... పేదోడి కడుపు కొట్టినా సరే మనం పెద్దోళ్ళమైతే చాలు... అనే తరహాలో వ్యవహరిస్తున్న ఓ వర్మ అవినీతి సామ్రాజ్యం బట్టబయలు అయింది. అవినీతి అధికారుల అండదండలతో తనవి కాని భూములను తనకు అనుకూలంగా చేసుకుని అడ్డగోలు రికార్డులు సృష్టించి వందల కోట్ల విలువ చేసే భూములను కైవసం చేసుకున్న వర్టెక్స్ సంస్థ అడ్డగోలు దందా ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో కలకలాన్నే రేపుతోంది.. వర్టెక్స్ అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్న నేపథ్యంలో అవినీతికి కొమ్ముకాస్తున్న రాజకీయాలు సైతం వెలుగులోకి వస్తున్నాయి. పేదల,ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకునే విషయంలో చట్టాల లోని లొసుగులను తనకు అనుకూలంగా మార్చుకుంటూ వర్మ చేసే ఆగడాలు అనేకమంది పేదల కడుపు మంటకు కారణం అవుతున్నాయి . ప్రతికూల పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకుంటూ ఆ దిశగా రికార్డులను సృష్టించుకుంటూ ఓవైపు తప్పుడు పనులు చేస్తూనే తానేమి తప్పు చేయడం లేదనే విధంగా వర్మ కార్యాచరణ ఉంటుంది. దీనికి తోడు అటు రాజకీయాలు ఇటు అవినీతి అధికారులు వర్మకు వత్తాసుగా ఉండటంతో మహానగరంలో వర్టెక్స్ వక్రమార్గాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. మంచి ముసుగు వేసుకొని ముంచే పనులకు సహకరిస్తున్న కొందరు అధికారులు వర్టెక్స్ వివాదములో దూరి బ్రోకర్ పనులు చేస్తున్నారని ఆరోపణ నేపథ్యంలో ఈ అక్రమాల తంతు రాజకీయాలను సైతం కుదిపేసే పరిస్థితికి వచ్చేసింది

డిడి 9 వార్త హైదరాబాద్

## ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ

4 లో



## పెద్దపల్లి ట్రినిటీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ : డాక్టర్ మమతారెడ్డి



6 లో



## చేయూత పెన్షన్ కోసం ఎదురుచూపు

గ్రామ పంచాయతీలు ముట్టడి చేయండి : మాదిగ దండోరా నేత నెమలి నర్సన్న మాదిగ

4 లో




# కర్మగాలి వర్మ ఫ్లాట్లు కొన్నారో !

## మీ బ్రతుకు బస్టాండే..

- వర్టెక్స్ ను నమ్మితే నిండా మునిగినట్లే
- పేదోళ్ల కడుపు కొట్టి లాక్కున్న భూముల్లో ఫ్లాట్లు
- అవి కొన్న వారికి ఖ చ్చితంగా తప్పవు అగచాట్లు
- కబ్జా భూముల్లో వెంచర్లు.. ఎప్పటికైనా ముప్పే
- చెరువులు ఆక్రమించి నిర్మాణాలు
- అమాయకుల్ని మోసం చేసే పన్నాగాలు
- వర్టెక్స్ వర్మ.. ఏంది నీకీ కర్మ
- పైసల్ కోసం పరువు తీసుకుంటున్నావా





**డిడి 9 వార్త హైదరాబాద్ :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం మంకాల గ్రామ శివారులో వర్మ వంకర పనులకు నిలువెత్తు సాక్ష్యాలు కనిపిస్తున్నాయి. ఆయన ఆయన బరితెగింపు చర్యలకు అడ్డం పట్టేలా అక్కడ ఏర్పాటు చేస్తున్న భారీ అవినీతి వెంచర్ల దృశ్యం నిదర్శనంగా నిలుస్తుంది. వర్టెక్స్ డిస్ట్రిక్ట్స్ వర్టెక్స్ ఫ్లోరెం జ పేరుతో వేస్తున్న ఈ వెంచర్ వెనక అన్నీ అక్రమ పునాదులే ఉన్నాయి. కబ్జాలు చేయడంలో ఆరితీరిన వ్యక్తిగా పేరు ఉన్న వర్మ మంకాలు గ్రామ శివారులో ఉన్న పేదల సీలింగ్ అసైన్డ్ భూములను వారిని బెదిరించి మరి తక్కువ ధర కట్టి లాక్కోవడం ఆయన దౌర్జన్యాలను ప్రస్ఫుటం చేస్తున్నాయి. అమాయకుల్ని అది రించి బెదిరించి మోసం చేసి వారి భూములకు ఐదేసి లక్షలకు వెలకట్టి లాక్కొని ఆయన మాత్రం కోట్లల్లో లాభ పడే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. తమ దగ్గర కారు చౌకగా కేవలం 5 లక్షలకే వర్మ గుంజుకున్న భూముల విలువ ఇప్పుడు కోట్లల్లోకి మారడంతో తమకు జరిగిన అన్యాయాన్ని గుర్తించిన పేదలు దళితులు న్యాయం కోసం రోడ్డెక్కిన నేపథ్యంలో ఆయన ఆగడాలు అకృత్యాలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చేసాయి. ఘరానా మోసగాడు టైటిల్ కు అచ్చు గుద్దినట్లుగా సరిపోయే వర్మ తాను చేయాలనుకున్న అక్రమాలను నిర్భయంగా చేసేస్తున్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూములనే లక్ష్యంగా చేసుకొని నకిలీ పత్రాలు సృష్టిస్తూ హెచ్ఎండిఏ రేరా లోని అవినీతి అధి కారులను తన గుప్పెట్లో పెట్టుకొని డబ్బుతో కొనేసి భూములు చెరువులను ఆక్రమించి బరితెగిస్తూ పోతున్న ఈ అరాచక వాడికి రాజకీయంగా కూడా అండదండలు పుష్కలంగా ఉండడంతో ఆయన ఆగడాలకు అడ్డుకట్ట వేసే వారే లేకుండా పోయారు. ఎన్నారై అయినా ఎయిర్ పోర్ట్ అథారిటీస్ అయినా ఆయన మోసాల ముందు మోకరి ల్లాల్సిందే. ఎయిర్ పోర్టు గోడను ఆనుకుంటూ వెంచర్లు వేస్తూ పోతున్న ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితుల్లో లేదంటే వర్టెక్స్ దందాకు డబ్బుకు ప్రభుత్వ ప్రతిపక్ష పెద్దలు సైతం దాసోహం అయ్యారు అన్నది స్పష్టమ వుతుంది.




### వర్టెక్స్‌లో ఫ్లాట్.. నష్టాలకు రూట్

కబ్జాలు చెరువుల ఆక్రమిత భూముల్లో వర్టెక్స్ నేతృత్వంలో ని అవినీతి వెంచర్ల పై మనసు పడితే కష్టాలను కొని తెచ్చుకున్నట్లే. ప్రభుత్వ అసైన్ పేదల భూములను నకిలీ రికార్డు సృష్టించి నిర్మించిన ఫ్లాట్ల జోలికి వెళ్లి కోట్లు ఖర్చుపెట్టి కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఎప్పటి కైనా ప్రమాదం తప్పదని ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో వర్టెక్స్ వెంచర్లపై నీలి నీడలు అనుము కుంటున్నాయి. ఇప్పటికే వర్మ అవినీతిపై మహాన గరం వ్యాప్తంగా ప్రచారం జోరుగా సాగడంతో వర్టెక్స్ వెంచర్ల వ్యవహారం పూర్తిగా రోడ్డున పడింది. అక్కడ ఫ్లాట్ కొంటే నిండా మునిగే అవ కాశాలే 100% ఉందని అభిప్రాయాలు నేపథ్యంలో వర్టెక్స్ వ్యాపార లావాదేవీలు ఎలా ముందుకు వెళ్తాయి అన్నది ప్రశ్నార్ధకంగా మారుతుంది కబ్జాలు చేసి ఆక్రమించిన భూముల్లో చెరువులను చేరబడిన భూముల్లో వెంచర్లు వేసి వాటిని అమ్ముకోవడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు వస్తున్న వర్టెక్స్ చీకటి వ్యవ హారాలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో కొనుగోలు దారులు ఆచితూచి అడగాల్సిన అవసరం ఎంతైనా ఉంది.









# శేరిలింగంపల్లిలో మహిళా ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

- **ఆర్థిక స్వావలంబనతోనే మహిళలకు గౌరవం, స్వేచ్ఛ**
- **మంత్రి సీతక్క**
- **CSR నిధులను మహిళా శిక్షణకు వినియోగిస్తాం**
- **PAC చైర్మన్&MLA గాంధీ**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19,(డిడి9 వార్త ):**

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని దుర్గాబాయ్ మహిళా శిశు వికాస కేంద్రంలో మహిళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహిళా ట్రైనింగ్ సెంటర్‌ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దానసరి అనసూయ సీతక్క, మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ శ్రీమతి బంద్రు శోభారాణి, మహిళా సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీమతి సీతారామచంద్రన్, ఉమెన్ కార్పొరేషన్ ఎండి శ్రీ చంద్రకాంత్ రెడ్డి, కార్పొరేటర్ శ్రీ దొడ్ల వెంకటేష్ గౌడ్ మరియు PAC చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా PAC చైర్మన్ గాంధీ మాట్లాడుతూ, "మహిళ సాధికారతకు తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉన్న ఐటి కంపెనీల CSR నిధులను మహిళా శిక్షణ కార్యక్రమాలకు వినియోగించేలా చర్యలు తీసుకుంటాం. అలాగే ప్రభుత్వ పాఠశాలల యూనిఫాంలు కుట్టే అవకాశాన్ని ఈ మహిళా ప్రాంగణానికి అప్పగిస్తాం" అని తెలిపారు. లైట్ హౌస్ సంస్థ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ సెంటర్‌లో కంప్యూటర్ కోర్సులు, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, కుట్టుమిషన్, ఉపాధి కల్పన తరగతులు, అలాగే మోటారు డ్రైవింగ్ వంటి నైపుణ్య శిక్షణలు అందిస్తున్నారు. MOWO సంస్థ ఆధ్వర్యంలో టు వీలర్, త్రీ వీలర్ డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, "ప్రతి మహిళ మహారాణి కావాలంటే ఆర్థిక స్వావలంబన అవసరం. చేతిలో డబ్బు ఉన్నప్పుడే మహిళలకు స్వేచ్ఛ, గౌరవం లభిస్తుంది. కుటుంబాభివృద్ధి, పిల్లలకు మంచి విద్య అందించాలంటే మహిళలు ఆర్థికంగా బలపడాలి" అని పిలుపునిచ్చారు. కూకట్పల్లి మహిళా ప్రాంగణంలో ఉచిత శిక్షణతో పాటు రవాణా సౌకర్యం కల్పిస్తున్నామని, శిక్షణ అనంతరం వడ్డీ లేని రుణాలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడించారు. డ్రైవింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న మహిళల గ్రీన్ ఆటోలను జెండా ఊపి ప్రారంభించిన ఆమె, మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, మహిళా శక్తి క్యాంటీన్లు, ఆర్టీసీ సేవల నిర్వహణ వంటి అవకాశాలను కల్పిస్తున్నామని చెప్పారు. "కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యం" అని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు ఉచిత శిక్షణా సౌకర్యాలు అందిస్తున్నందుకు ప్రభుత్వం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.







# చర్లలో ఔట్‌సోర్స్, డైలీ వేజ్ కార్మికుల ఆందోళన

- **జీతాల కోసం ర్యాలీ, ఎమ్మార్వో కార్యాలయం ముట్టడి**

**చర్ల, సెప్టెంబర్ 19 (డిడి9 వార్త)**

డైలీ వేజ్, ఔట్‌సోర్స్ కార్మికుల సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న జీతాల చెల్లింపుల కోసం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో చర్లలో ఆందోళన మిన్నంటింది. మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో ధర్నా నిర్వహించిన కార్మికులు అనంతరం ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయాన్ని ముట్టడి చేసి తాసిల్దార్ శ్రీనివాస్‌కు వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ, గిరిజన ఆశ్రమ పాఠశాలల హాస్టల్ అవుట్‌సోర్స్ వర్కర్లు గత పది నెలలుగా జీతాలు అందుకోక కష్టాల్లో ఉన్నారని, పుస్తెల అమ్ముకొని కుటుంబాలు నెట్టుకొస్తున్న దుస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. డైలీ వేజ్ వర్కర్లకు కూడా ఆరు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

ప్రభుత్వం జారీ చేసిన జీఓ 527, జీఓ 64లను రద్దు చేసి, పాత విధానంలో కలెక్టర్ గెజిట్ ప్రకారం 26,200 రూపాయల వేతనం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంలో విఫలమైందని, ఉద్యోగ భద్రతను కల్పించకుండా మాయ మాటలతో మోసం చేస్తోందని విమర్శించారు. తక్షణమే ఔట్‌సోర్స్ కార్మికులకు 16 వేల రూపాయల జీతం చెల్లించాలని, పెరుగుతున్న మార్కెట్ ధరలకు అనుగుణంగా డిఎలు, పిఎఫ్, ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలను అందించాలనీ కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు తీవ్రరూపం దాలుస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డైలీ వేజ్ కార్మికులు, అవుట్‌సోర్స్ కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# ఓపెన్ టెన్త్ ఇంటర్ సప్లమెంటరీ పరీక్షల ఏర్పాటు

- **జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

**డిడి 9వార్త ములుగు**

సెప్టెంబర్ నెల 22 వ తేది నుండి 28 తేది వరకు జిల్లా లో జరిగే ఓపెన్ ఎస్ ఎస్ సి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ సి.హెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు.

శుక్రవారం అదనపు కలెక్టర్ తన చాంబర్ నుండి విద్యాశాఖ మరియు సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై గూగుల్ మీట్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రం లోని మాడల్ స్కూల్ బండారుపల్లి లో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, పదవతరగతి కి సంబంధించి సెంటర్ నందు 60 మంది విద్యారులు, ఇంటర్మీడియట్ కు సంబంధించి సెంటర్ నందు 106 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9:30 నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుండి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. సెంటర్ల దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలన్నారు. పరీక్షల్లో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెండెంట్లు, ఎన్విజిలేటర్లు శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉండాలని, 9 గంటల లోపు అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్లు ఆన్లైన్ లో డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష జరిగిన సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకు రాకుడదని, పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రాల దగ్గర ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు మెడికల్ కిట్స్ తో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరిక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా రెవిన్యూ, విద్య, వైద్య, పోలీసు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ నుండి జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, అడిషనల్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ జయదేవ్, పోలీసు శాఖ నుండి ఇన్స్పెక్టర్ సురేష్, జిల్లా పౌర సంబంధాల అధికారి రఫీక్, తపాలా శాఖ నుండి, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ నుండి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుండి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# చేయూత పెన్షన్ కోసం ఎదురుచూపు

- **చేయూత పెన్షన్లు మంజూరుకై అన్ని గ్రామ పంచాయతీలు ముట్టడి చేయండి.**
- **మాదిగ దండోరా నేత నెమలి నర్సన్న మాదిగ**

**డి డి 9 వార్త: కన్నాయిగూడెం/ఏటూర్ నాగారం:**

శుక్రవారం రోజున కన్నాయిగూడెం మండలంలో గల వివిధ గ్రామాల్లో పర్యటించి వికలాంగుల,వృద్ధుల పెన్షన్ గురించి చేయూత పెన్షన్ దారులతో గ్రామపంచాయతీలను ముట్టడించిన నెమలి నరసన్న మాదిగ వికలాంగుల చేయూత పెన్షన్ల పెంపు, నూతన పెన్షన్ల మంజూరుకై అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీ లను ముట్టడి చేయండి మాదిగ దండోరా జాతీయ నేత నెమలి నర్సన్న మాదిగ. కంతనపల్లి గ్రామ శివారు బంగారు పల్లి (కొత్త కోయ గూడెం) లో వికలాంగుల హక్కుల పోరాట సమితి చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి గ్రామ చైతన్య సభ వి హెచ్ పి ఎస్ మండల నాయకులు చింత రమేష్ ఆదివాసీ ఆధ్వర్యంలో వి హెచ్ పి ఎస్ చైతన్య సభ శుక్రవారం రోజున గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగింది.ఈ సందర్భంగా విహెచ్పిఎస్ చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి కంతనపల్లి చైతన్య సభకు ముఖ్య అతిథిగా హాజరైన మాదిగ దండోరా జాతీయ నేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగన్న ఉద్యమ పోరాటాల కార్యకర్త నెమలి నర్సయ్యమాదిగ మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన వికలాంగుల విహెచ్ పి ఎస్ & చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగన్న ఆదేశాల మేరకు ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయాలను ముట్టడి కార్యక్రమమును విజయవంతం చేయాల్సిందిగా బాధ్యత గ్రామంలోని వికలాంగులకు వృద్ధులు వితంతువులు చేనేత కల్లుగీత ఒంటరి మహిళలు బీడీ కార్మికులు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు కండరాల



క్షీణత రక్తహీనత వ్యాధిగ్రస్తులు అధిక సంఖ్యలో పాల్గొని గ్రామపంచాయతీ కార్యాలయాలను ముట్టడి చేయాలని పిలుపునిచ్చారు. చేయూత పెన్షన్దారుల హక్కుల పోరా సమితి చైతన్య సభ సమావేశంలో ఎం ఆర్ పి ఎస్/ఎం ఎస్ పి కన్నాయిగూడెం మండల అధ్యక్షులు చిట్యాల నరేష్ మాదిగ విహెచ్పిఎస్ ములుగు జిల్లా నాయకులు ఆరెం నాగేంద్ర ఆదివాసీ వితంతువుల సంక్షేమ సమితి మహిళా విభాగం జిల్లా నాయకురాలు గుండారపు జ్యోతి ముదిరాజ్, ఎమ్మార్పీఎస్ ఏటూర్ నాగారం మండల అధ్యక్షులు ఏంపల్లి జాషువా మాదిగ విహెచ్పిఎస్, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి నాయకులు కాంపెల్లి తిరుపతమ్మ చెంత వెంకటమ్మ, రామిళ్ళ ఎల్లయ్య ,ఆదివాసి వీరదాసు కైరూళ్ళ మాదిగ, పారుపల్లి భారతి రెడ్డి రుద్రాని రాజక్క మాల శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలి

- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.**
- **స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై**
- **జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ.**

**డిడి 9 వార్త ములుగు**

ప్రణాళిక ప్రకారం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.

స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.

జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఈ వీసి లో పాల్గోన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు.

ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైయినర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి, ఏఈఆర్ఓ, డిప్యూటీ తహసిల్దారులు, బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్గా సమావేశాలు నిర్వహించాలని, ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకోని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేష్, ములుగు తహసిల్దార్ విజయభాస్కర్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపర్ఇండెంట్ సలీం, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.






# ప్రభుత్వ ఆసుపత్రిలో 'స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్' ప్రారంభం

**వెంకటాపురం ( నూగురు ) సెప్టెంబర్ 19 ( డిడి9 వార్త):**

వెంకటాపురం మండల పరిధిలోని ఏదిరా ప్రభుత్వ వైద్యశాలలో శుక్రవారం 'స్వస్థనారీ స్వశక్తి పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని ఎటూరునాగారం డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ కోరం క్రాంతి కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు సంబంధించిన అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ నిర్వహించారు.

చిన్నారుల వైద్య నిపుణులు చిన్నపిల్లలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను అందజేశారు. అనంతరం ఏదిరా, ఆలుబాక గ్రామపంచాయతీ సిబ్బందికి 'స్వచ్ఛత హీ సేవా' కార్యక్రమం భాగంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మాతాశిశు సంరక్షణ వైద్యాధికారి భాస్కర్, గ్రామపంచాయతీ సెక్రటరీ శృతి, ఎంఎల్‌హెచ్పీ మనోహర్, పీహెచ్ఎన్ ఏకలక్ష్మి, హెచ్ఇఓ కోటిరెడ్డి, హెచ్‌వీ రామలక్ష్మి, సూపర్వైజర్లు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.








# వలస వ్యాపారుల అక్రమ వ్యాపారాలపై చర్యలు తీసుకోవాలని సిఐ కి వినతి

**భద్రాచలం, సెప్టెంబర్ 19 (డిడి9 వార్త):**



భద్రాచలం పట్టణంలో ఇతర రాష్ట్రాల నుంచి వచ్చి అక్రమంగా వ్యాపారాలు నిర్వహిస్తున్న దుప్పట్లు, రగ్గులు, చలికోట్లు తదితర వస్తువుల వ్యాపారులను పట్టణం నుండి పంపించివేయాలని స్థానిక పౌరులు పోలీసులకు విజ్ఞప్తి చేశారు.

పట్టణంలోని కార్ స్టాండ్, ఆటో స్టాండ్, అంబేద్కర్ సెంటర్, బస్టాండ్ సెంటర్ వంటి ప్రధాన కూడళ్లలో ఫుట్‌పాత్‌లను ఆక్రమించుకుని వలస వ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకుని, ప్రతి సంవత్సరం లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నారని వారు పేర్కొన్నారు. పగటిపూట వ్యాపారం పేరుతో తిరుగుతూ, రాత్రిపూట దొంగతనాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. స్థానికులకు అద్దెకు ఫుట్‌పాత్‌లను ఇచ్చి ఆదాయం పొందుతున్న వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాల వ్యాపారుల వలన పట్టణంలో దొంగతనాలు, దోపిడీలు పెరుగుతున్నాయని పౌరులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు భద్రాచలం పట్టణ సీఐకి వినతిపత్రం సమర్పించారు.

ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు దాసరి శేఖర్, యువతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ బాబు, సామాజిక ఉద్యమ నాయకులు అలవాల రాజా పెరియార్, వికలాంగుల సంఘం డివిజన్ అధ్యక్షులు ఉటుకూరి సాయిరామ్, మహాజన మహిళా సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళా సమైఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు కొప్పుల నాగమణి, పరివర్తన యశోద ఫౌండేషన్ అధ్యక్షులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, రాయల రాములు తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదాన కార్యక్రమం





**చర్ల, సెప్టెంబర్ 19( డి డి 9 వార్త)**

శ్రీ శ్రీ విజయ గణపతి నవరాత్రి మహోత్సవాలు ముగించుకున్న సందర్భంగా ఈరోజు మధ్యాహ్నం 12 గంటల కు చర్ల పోలీస్ స్టేషన్ ప్రక్కన వెలసిన శ్రీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి వీధి లో శ్రీ విజయ గణపతి చత్రపతి శివాజీ యూత్ కమిటీ వారు అన్నదాన కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సిద్ధిని, బుద్ధిని ప్రసాదించే ఆ విఘ్నేశ్వరున్ని స్మరిస్తూ అందరికీ సద్బుద్ధిని ప్రసాదించాలని, సన్మార్గంలో నడుచుకోనేలా ఆ గణేశుడు దీవించాలని ప్రార్థించారు.



# అశోకన్న జన్మదిన వేడుకలు

**డి డి9 వార్త:**
**కన్నాయిగూడెం/ఏటూరునాగారం :**

శుక్రవారం ఈరోజునా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు యువనేత కుంజా సూర్య సూచనలతో కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు ఆధ్వర్యంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కన్నాయిగూడెం మండల కాంగ్రెస్ నాయకులు,జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథులుగా కన్నాయిగూడెం మండల మాజీ ఎంపీపీ జనగాం సమ్మక్క హాజరై అశోక్ అన్న జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేయడం జరిగింది. మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి పేదల పెన్నిధి మంత్రి సీతక్క అడుగుజాడల్లో నడుస్తూ నిరంతరం పేదలపక్షణ నిలపడి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుతున్న మన ములుగు యంగ్ డైనమిక్ లీడర్ ములుగు డీసీసీ అధ్యక్షులు పైడాకుల అశోక్ జన్మదిన వేడుకలు చేయడం ఎంతో సంతోషంగా ఉంది. అశోకన్న ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ అణిచివేతలకు గురైన లెక్కచేయకుండా కాంగ్రెస్ పార్టీ నా బలం నా పార్టీ నా బలగం అని సీతక్క అడుగుజాడల్లో పేద ప్రజలకు ఎన్నో సేవలు చేస్తూ మంత్రి సీతక్క ఎన్నికలలో ఎంతో ముఖ్య పాత్ర పోషించిన మన అశోక్ అన్న ప్రజా ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలను పేదలకు అందివడానికి తన పాత్ర పోషిస్తూ నిత్యం కార్యకర్తల కష్టాసుఖాలు తెలుసుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న యువ కెరటం మన అశోక్ అన్న అందరు అశోక్ అన్న అడుగుజాడల్లో అడుగులు వేస్తూ అశోక్ అన్ననీ ముందు ముందు పెద్ద పెద్ద పదవులకు చేయాలని కోరుకుంటున్నానాని మండల ఇంచార్జి జాడి రాంబాబు అన్నారు.ఈ జన్మదిన వేడుకలలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్బు రమేష్, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాటి రాజబాబు, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కటకం మల్లయ్య, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ జిల్లా కమిటీ మెంబెర్ సునార్కని రాంబాబు, మండల కాంగ్రెస్ నాయకులు చిదరీ సుమన్, కన్నాయిగూడెం టౌన్ అధ్యక్షులు మంగళరాపు సత్యం, మాజీ ఎంపీటీసీ తడకల మధుకర్,బ్లాక్ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునార్కని సురేందర్,జిల్లా సీనియర్ నాయకులు,కోరం సమ్మయ్య, ఆలం సంతోష్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పాలకుర్తి శ్రీధర్, మండల కో ఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు కుమ్మరి వెంకట్ బుట్టాయిగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు సునార్కని శ్రీరాములు,చింతగూడెం గ్రామ కమిటీ అధ్యక్షులు వంగ సుమన్, బుట్టాయి గూడెం యూత్ అధ్యక్షులు జనగాం వసంత రావు,మండల యూత్ నాయకులు వాసం నరేందర్,కుమార్,లచ్చులు,రాజు,భైరేష్,సందీప్,భద్రయ్య,నాగేష్,నరేష్,చిరంజీవి,విజయ్,దుర్గారావు, కన్నాయిగూడెం గ్రామ కమిటీ సీనియర్ నాయకులు మరియు యూత్ నాయకులు పాల్గొన్నారు

# లోడు లారీ బోల్తా

**చర్ల, జి.పి. పల్లి, సెప్టెంబర్ 19( డిడి 9 వార్త)**

చర్ల మండలం జి.పి.పల్లి గ్రామంలో మొగళ్లపల్లి ఇసుక రీచ్ నుండి లారీలో ఇసుక లోడు చేసుకుని జిపి పల్లి గ్రామం వైపు వస్తున్న లోడు లారీ గతి తప్పి బోల్తా పడింది. వెంటనే గ్రామస్తులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని ఎవరికి ఏ ప్రమాదము కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. లారీ డ్రైవర్ మద్యం సేవించి వాహనం నడపడం వలన ఈ ఘటన చోటు చేసుకుందని, ఊరు దాటిన తర్వాత పంట పొలాలలో లారీ బోల్తా పడడం వలన ఎవరికి ఎటువంటి ప్రమాదము జరగలేదని, ఊరిలో జరిగి ఉంటే పెద్ద ఎత్తున ప్రాణ నష్టం జరిగేదని పేర్కొన్నారు. ఈ ఘటనలో లారీ డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే డ్రైవర్లకు, వాహన యజమానుల లైసెన్స్ రద్దు చేయాలని, ఇలాంటి ఘటనలు మరల పునరావృత్తం కాకుండా చూడాలని అధికారులు వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు.






# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 19,(డిడి9 వార్త):**

కూకట్ పల్లి మండల్ మైత్రి టీం ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని విఎన్ఆర్ వేదికలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, రవికుమార్ యాదవ్ హాజరై వేడుకలకు శ్రీకారం చుట్టారు. మైత్రి టీం సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర రావు మాట్లాడుతూ పాఠశాలల్లో వ్యాపిస్తున్న గంజాయి మహమ్మారిని అరికట్టడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. విద్యార్థులను పాఠశాల దశలోనే ఉన్నత వ్యక్తిత్వం కలిగిన పౌరులుగా తీర్చిదిద్దడంలో గురువుల కృషి అపారమని తెలిపారు. గురువుల సేవలు సమాజానికి మార్గదర్శకమని ఉద్ఘాటించారు. ఇకపై కూకట్‌పల్లి మండల పరిధిలోని పాఠశాలల్లో సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులకు తమ వంతు సహకారంగా విఎన్ఆర్ వేదికలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి 25 శాతం వరకు రాయితీ కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని




తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులను, ఉత్తమ ఉపాధ్యాయులను అభినందించి సన్మానించిన ఆయన, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయని ప్రశంసించారు.

# పెద్దపల్లి ట్రినిటీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

- **తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ – డాక్టర్ మమతారెడ్డి**

**పెద్దపల్లి, సెప్టెంబర్ 19,(డిడి9 వార్త):**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ డిఎడ్, బిఎడ్ కళాశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్, రెడ్డి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ మమతారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

విద్యార్థినిలతో కలిసి బతుకమ్మలను ఎత్తుకొని ర్యాలీగా బయలుదేరి, కళాశాల ప్రాంగణంలో ఉంచి బతుకమ్మ పాటలతో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ మమతారెడ్డి "తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక, మన సంస్కృతికి వారధి అయిన బతుకమ్మ పండుగ ప్రతి ఆడబిడ్డ అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ" అని పేర్కొన్నారు.

ఇంకా మాట్లాడుతూ, "మన ప్రాంతీయ సంస్కృతిని కాపాడుకోవడం అత్యంత ముఖ్యమైంది. బతుకమ్మ పండుగను ఇతర ప్రాంతీయ సంస్కృతిక కార్యక్రమాలతో కలిపి జరపడం సరికాదు. దాండియా నృత్యాలు కాదు, బతుకమ్మే మనకున్న నిజమైన ఆత్మగౌరవం" అని అన్నారు.

తరువాత బతుకమ్మ పాటలు పాడుతూ, విద్యార్థినిలు పారె వాగులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బుర్ర తిరుపతి, రజని, జయపాల్, దిలీప్ శర్మ, హరి, మధుకర్, పి. తిరుపతి, రమేష్, అనురాధ, సుజాత, శారద తదితరులు పాల్గొన్నారు.







# ప్రణాళికాబద్ధంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టాలి



- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 19 (డిడి9 వార్త):**

రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్ష చేపట్టారు.

ఐడిఓసి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్న ఈ సమావేశంలో సీఈఓ మాట్లాడుతూ - ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటాను 2025 ఓటరు జాబితాతో పోల్చాలని సూచించారు. ఈ రెండు జాబితాల్లో కామన్‌గా ఉన్న పేర్లు మినహాయించి, 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉందని ఆయన స్పష్టం చేశారు.




అదే విధంగా, ఎస్.ఐ.ఆర్. 2002 మరియు ప్రస్తుత ఓటరు జాబితాలో ఒకే విధంగా ఉన్న పేర్లకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం రిపోర్టులు సిద్ధం చేయాలని, సంబంధిత డెస్క్ వర్క్‌ను ఈ నెల 24లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జిల్లాలో ఎస్.ఐ.ఆర్. డెస్క్ వర్క్ వేగవంతంగా కొనసాగుతున్నదని తెలిపారు



# తెలంగాణలో ఇకో టూరిజం ప్రాజెక్టులకు వేగం

- **సెక్రటేరియట్‌లో స్క్రీనింగ్ కమిటీ సమావేశం**

**హైదరాబాద్, సెప్టెంబర్ 19 ( డిడి9 వార్త )**

Dr. B.R. Ambedkar తెలంగాణ స్టేట్ సెక్రటేరియట్‌లో ఈరోజు నిర్వహించిన ఇకో టూరిజం ప్రాజెక్టుల స్క్రీనింగ్ కమిటీ సమావేశంలో గౌరవ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, PCCF తెలంగాణ, VC & MD TGFDC, ED ఇకో టూరిజం, కమిషనర్ ట్రైబల్ వెల్ఫేర్‌తో పాటు సీనియర్ IAS, IFS అధికారులు సమావేశంలో హాజరయ్యారు.

సమావేశంలో TGFDCని రాష్ట్రంలో ఇకో టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి నోడల్ అథారిటీగా నియమించడం, త్వరితగతిన రాష్ట్ర ఇకో టూరిజం పాలసీ సిద్ధం చేసి ముఖ్యమంత్రివర్యుల ఆమోదానికి పంపించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఇకో టూరిజం ప్రాజెక్టుల గుర్తింపు, రెవెన్యూ షేరింగ్, మార్కెటింగ్ వ్యూహాలు వంటి కీలక అంశాలపై సమీక్ష జరగగా, అటవీ శాఖ అధికారులకు అవసరమైన దిశానిర్దేశాలు చైర్మన్ శ్రీ పొదెం వీరయ్య అందజేశారు